కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

శ్రీ వేంకటేశ్వర ప్రపత్తిః

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ వేంకటేశ్వర ప్రపత్తిః - భావార్థముతో -

01. ఈశానాం జగతోఽస్య వేంకటపతే ర్విష్ణోః పరాంప్రేయసీం
తద్వక్షఃస్థల నిత్యవాసరసికాం తత్ క్షాంతిసంవర్ధినీమ్।
పద్మాలంకృత పాణిపల్లవయుగాం పద్మాసనస్థాం శ్రియం
వాత్సల్యాది గుణోజ్జ్వలాం భగవతీం వందేజగన్మాతరమ్॥

ఈ లోకమునకు యజమానురాలు, సాక్షాత్ విష్ణుమూర్తియైన వేంకటాచలపతికి మిక్కిలి ప్రియురాలు, అతని క్షమాగుణమును పెంపొందింప జేయునదియు, తామర పూవుల నలంకాముగా తన చిగురుకేల దాల్చునదియు, పద్మాసనమున కూర్చుండి యుండునది, వాత్సల్యము మొదలగు మేలిగుణములచే నిత్యము ప్రకాశించు నదియు ఎల్ల లోకములకు తల్లియు, భగవతియునగు లక్ష్మీదేవికి నమస్కరించు చున్నాను.

02. శ్రీమన్ః కృపాజలనిధేః కృతసర్వలోకః
సర్వజ్ఞః శక్తః నతవత్సలః సర్వశేషిన్।
స్వామిన్ః సుశీల సులభాశ్రిత పారిజాత
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటేశ్వరస్వామీ! నీవు శ్రీమంతుడవు. దయా సముద్రుడవు. ఎల్ల లోకములకు కర్తవు. సర్వము తెలిసినవాడవు. సమర్థుడవు. నమస్కరించువారి యెడ వాత్సల్యము జూపువాడవు. ఈ చేతనా చేతన రూపమగు ప్రపంచమున నీవే ప్రధానుడవు. మంచి స్వభావము గలవారికి సులభుడవు. ఆశ్రితులకు పారిజాతము వంటి వాడవు. ఓ దేవా! నీ పాదములే శరణమని ఆశ్రయించు చున్నాను.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

03. ఆనూపురార్పిత సుజాత సుగంధి పుష్ప
సౌరభ్య సౌరభకరౌ సమసన్నివేశౌ।
సౌమ్యౌ సదానుభవనేపి నవానుభావ్యౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ స్వామీ! కాలియందెలవరకును సమర్పింపబడిన మేలైన సువాసనగల పూవుల సుగంధమునకు మరింత పరిమళము నొసగునవియు, సమముగా నమరినవియు, చూచుటకెంతో అందమైనవియు, ఎల్లప్పుడు అనుభవించుచున్నను క్రొత్తగా ననుభవింప మనసు గొల్పునవియు నగు శ్రీవేంకటేశ్వరస్వామి పాదములనే శరణొందు చున్నాను.

04. సద్యోవికాసి సముదిత్వర సాంద్రరాగ
సౌరభ్య నిర్భర సరోరుహ సామ్యవార్తామ్।
సమ్యక్షు సాహసపదేషు విలేఖయంతౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

అప్పుడే వికసించి ప్రకాశించుచు సాంద్రమైన రక్తిమ యింపగు పరిమళము వీనితో నిండిన తామరపూవులతోడ తమ్ము పోల్చుట గొప్ప సాహసకార్యములలో జేరినదని మాచే వ్రాయించునట్టి శ్రీవేంకటేశ్వరస్వామి పాదములనే శరణని వేడుకొను చున్నాను.

05. రేఖామయధ్వజ సుధాకల శాతపత్ర
వజ్రాంకుశాంబురుహ కల్పక శంఖచక్రైః।
భవ్యై రలంకృతతలౌ పరతత్త్వచిహ్నైః
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

Kiron Type Institute

మంగళకరములగు రేఖలవలెనున్న ధ్వజము, అమృత కలశము, గొడుగు, వజ్రము, అంకుశము, పద్మము, కల్పవృక్షము, శంఖము, చక్రము మొదలైన పరమార్థ సూచకములగు శుభచిహ్నములచేతను అలంకరింపబడిన శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్య చరణ యుగళమును శరణువేడుకొను చున్నాను.

06. తామ్రోదరద్యుతి పరాజిత పద్మరాగౌ
బాహ్యైర్మహోభి రభిభూత మహేంద్రనీలౌ।
ఉద్యన్నఖాంశుభి రుదస్త శశాంకభాసౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

ఎఱ్ఱనైన అఱికాలి కాంతిచే తిరస్కరింపబడిన పద్మరాగములు గలవియు, మీగాళ్ళ కాంతులచే తిరస్కరింపబడిన యింద్రనీలమణులు గలవియు, పై కెగయు గోటి కాంతులచే తిరస్కరింపబడిన చంద్ర కాంతులు గలవియునగు శ్రీవేంకటేశ పాదములను శరణు వేడు చున్నాను.

07. సప్రేమభీతి కమలాకర పల్లవాభ్యాం
సంవాహనేపి సపది క్లమ మాదధానౌ।
కాంతావవాఙ్మనస గోచర సౌకుమార్యౌ
శ్రీవేంకటేశః చరణౌ శరణం ప్రపద్యే॥

లక్ష్మీదేవి తన చిగురులవంటి చేతులతో ప్రేమ, భయము గల్గి మెత్తగా ఒత్తిననూ అప్పుడే కందిపోవునవియు, మాటలచేతను, మనస్సు చేతను ఇంతయని చెప్పనలవికాని సౌకుమార్యము గలవియు; మిక్కిలి అందమైనవి నగు శ్రీవేంకటేశ్వరస్వామి పాదములను శరణు వేడుచున్నాను.

08. లక్ష్మీమహీతదనురూప నిజానుభావ
నీళాది దివ్య మహిషీకర పల్లవానామ్।
ఆరుణ్య సంక్రమణతః కిల సాంద్రరాగౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

శ్రీదేవి, భూదేవి, వీరివంటి మహత్త్వముగల నీళాదేవి మొదలగు దివ్య మహిషులు పాద సేవ చేయునపుడు వారి కెంజిగురు చేతుల యెఱ్ఱదనము సంక్రమించుటచేతనో యన్నట్లు మిక్కిలి యెఱ్ఱనైనటువంటి శ్రీ వేంకటేశ చరణయుగళమును శరణొందు చున్నాను.

09. నిత్యానమద్విధిశివాది కిరీటకోటి
ప్రత్యుప్తదీప్త నవరత్నమహః ప్రరోహైః।
నీరాజనావిధి ముదార ముపాదధానౌ
శ్రీవేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

ప్రతిదినమును బ్రహ్మ, మహేశ్వరుడు మొదలగు దేవతలు నమస్కరించునపుడు వారి కిరీటములందలి మేలి నవరత్న కాంతులచే మంగళహారతిని పొందుచున్నట్లున్న శ్రీ వేంకటేశ పాద యుగళమును శరణువేడు చున్నాను.

10. "విష్ణోః పదే పరమ" ఇత్యుదిత ప్రశంసౌ
యౌ "మధ్వఉత్స" ఇతి భోగ్యతయాప్యు పాత్తౌ।
భూయ స్తథేతి తవ పాణితల ప్రదిష్టౌ
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటేశ్వరస్వామీ! ఋగ్వేదమున "విష్ణోః వదే పరమే" అని ప్రశంసింప బడినవియు, అందే "మధ్వ ఉత్సః" తేనెయూట అని పరమభోగ్యములుగా తెలుప బడినవియు, మరల అది యట్లే యని నీవు చేతితో చూపుచున్నవియు నగు మీ చరణములను శరణు వేడుచున్నాను.

11. పార్థాయ తత్సదృశసారథినా త్వయైవ
యౌ దర్శితౌ స్వచరణౌ శరణం వ్రజేతి।
భూయోపి మహ్య మిహ తౌ కరదర్శితౌ తే
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటేశా! అర్జునునకు తగిన సారథివై తొల్లి శరణొందుమని నీవే చూపినవియు, మరల నా కొరకు "శరణం వ్రజ" యని నీ చేతితో నిప్పుడు చూపుచున్నట్టివియు నగు మీ పాదయుగళమునే శరణమని ప్రార్థించు చున్నాను.

12. మన్మూర్ధ్ని కాళియఫణే వికటాటవీషు
శ్రీ వేంకటాద్రి శిఖరే శిరసి శ్రుతీనామ్।
చిత్తేప్యనన్య మనసాం సమ మాహితౌ తే
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటాచలపతీ! నా తలమీదను, కాళియుడను సర్పరాజు పడగలమీదను, శ్రీవేంకటాచలముమీది దుర్గమములగు అడవులందును, వేరు చింతలేక నిన్నే ధ్యానము చేయు యోగీశ్వరుల మనసులందును, సమానముగా నుంచబడు నీ దివ్య చరణ యుగళమును శరణు వేడుచున్నాను.

13. అమ్లానహృష్య దవనీతలకీర్ణపుష్పౌ
శ్రీ వేంకటాద్రి శిఖరా భరణాయమానౌ।

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఆనంది తాఖిల మనోనయనౌ తవైతౌ
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటాచలపతీ! చుట్టుప్రక్కల చల్లబడి వికసించి వాడని పూవులు గలవియు, శ్రీ వేంకటాచల శిఖరమున కలంకారమైనవియు, సమస్త జనుల కన్నులకును, మనస్సునకును ఆనందము గలిగించునవియు నగు నీ దివ్య చరణములనే శరణు వేడుచున్నాను.

14. ప్రాయః ప్రపన్న జనతా ప్రథమావగాహ్యౌ
మాతుః స్తనావివ శిశో రమృతాయమానౌ।
ప్రాప్తౌ పరస్పరతులా మతులాంత రౌ తే
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటాచలపతీ! నీకు నమస్కరించు భక్త జనులచే తరచుగా తొట్టతొలుత చూడదగినవియు, బిడ్డలకు తల్లి చన్నులవలె అమృత తుల్యము లైనవియు, ఒండొంటితో పోలిక గలవియు, ఇతర వస్తువులతో వేనితోడను పోల్చదగనివియు యగు మీ దివ్య చరణములను శరణు వేడుచున్నాను.

15. సత్త్వోత్తరై స్సతత సేవ్య పదాంబుజేన
సంసార తారక దయార్ద్ర దృగంచలేన।
సౌమ్యోపయంతృ మునినా మమ దర్శితౌ తే
శ్రీవేంకటేశ! చరణౌ శరణం ప్రపద్యే॥

ఓ వేంకటేశ్వరా! సాత్త్వికులచే సతతము కొలువబడు పాదములు గలవాడును, సంసార సముద్రమును దాటింప జేయజాలిన చల్లని చూపులు గలవాడును, నగు మణవాళ మహాముని దయతో శరణ్యముగా చూపిన మీ దివ్య చరణములనే శరణు వేడుచున్నాను.

16. శ్రీశః శ్రియా ఘటికయా త్వదుపాయభావే
ప్రాప్యేత్వయి స్వయ ముపేయతయా స్ఫురంత్యా।
నిత్యాశ్రితాయ నిరవద్య గుణాయ తుభ్యం
స్యాం కింకరో వృషగిరీశ న జాతు మహ్యమ్।

ఓ శ్రీనివాసా! ముక్తికి నీవు ఉపాయభూతుడవైనప్పుడు తానును ఘటికురాలిగా, నీవు ప్రాప్యుడవైనప్పుడు తానును ప్రాప్యురాలుగా స్ఫురించు శ్రీ మహాలక్ష్మిని నీవెప్పుడును వదలి యుండవు. నీ గుణములు నిర్దోషములు. అట్టి నీకు ఓ వృషాద్రినాథా! నేను సేవకుడ నగుదును. ఎప్పుడుగాని నాకు నేను సేవకుడనుగాను.

॥ ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

– – ఇతి శ్రీ వేంకటేశ్వర ప్రపత్తిః సంపూర్ణమ్ – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)